హదీసు 21 الحديث

# నిలకడే ఇస్లాం యొక్క పట్టు

عَنْ أَبِي عَمْرٍو وَقِيلَ: أَبِي عَمْرَةَ سُفْيَانَ بْنِ عَبْدِ اللَّهِ (رضي الله عنه) قَالَ: "قُلْت: يَا رَسُولَ اللَّهِ! (صلى الله عليه وسلم) قُلْ لِي فِي الْإِسْلَامِ قَوْلًا لَا أَسْأَلُ عَنْهُ أَحَدًا بَعْدَك؛ قَالَ: قُلْ: آمَنْت بِاَللَّهِ ثُمَّ اسْتَقِمْ".

رَوَاهُ مُسْلِمٌ [رقم:٣٨].

## పదాల విశ్లేషణ

**قُلْ لِيْ فِي الْإِسْلَامِ 'ఖుల్ లీ ఫిల్ ఇస్లామి' :**
ఇస్లాం యొక్క పద్ధతుల్లో, మరియు ఆదేశాల్లో

**قَوْلًا 'ఖౌలన్' :**
(వాక్కు) : అనగా (పద్ధతి) యొక్క పటిష్ఠమైన వివరణ.

**آمَنْتُ بِاللهِ 'ఆమన్తు బిల్లాహి' :**
నీ యొక్క ఈమాన్ను నవీనించు మరియు దాన్ని సంపూర్ణము చెయ్యి, పరిపూర్ణమైన ఈమాన్‌తో. అది హృదయ విశ్వాసము, నోటి వాక్కు మరియు అవయువాల ఆచరణ కూడి యుండాలి.

**اِسْتَقِمْ 'ఇస్తఖిమ్' :**
ఆదేశాలను ఆచరించడంలో మరియు వారించిన వాటి నుండి విడనాడటంలో హతుక్కుపో, వెంబడించి వుండు.

## అనువాదం

హజ్రత్ అబూ అమ్ర్ (కొందరి అభిప్రాయం ప్రకారం అబూ అమ్ర్ సుఫియాన్ బిన్ అబ్దుల్లాహ్) (رضي الله عنه) కథనం: నేను దైవ ప్రవక్త (ﷺ) ను అడిగాను: " నాకు ఇస్లాం గురించి ఏమైన బోధించండి. అయితే దాని గురించి నేను మిమ్మల్ని తప్ప వేరొకళ్ళని అడగవలసిన అవసరం రాకూడదు". దానికి ఆయన "నేను అల్లాహ్‌ను నమ్ముతున్నాను అని చెప్పు. తరువాత ఆ మాటపైనే నిలకడగా ఉండు" అని ఉపదేశించారు:

పుస్తక సూచనలు

సహీహ్ ముస్లిం- 38 .
తెలుగు రియాజుస్సాలిహీన్ - 1, పేజి 156, హ85.
(సహీహ్ ముస్లిం, విశ్వాసాల ప్రకరణం)

## హదీసు ప్రయోజనాలు

1. ప్రవక్త (ﷺ) యొక్క పరిణితి, ఆయన చేసిన సంక్షిప్తపరమైన, ఉపయోగభరితమైన హితవు ద్వారా తెలియవస్తుంది.
2. సహాబాలకు ప్రవక్త (ﷺ) యొక్క ప్రోత్సాహం. వారు ధర్మములో మరియు ఇహలోకములో ప్రయోజనము చేకూర్చే దాని గురించి ప్రశ్నించేటప్పుడు.
3. **"నేను అల్లాహ్‌ను నమ్ముతున్నాను అని చెప్పు."** అనే వాఖ్యమును మోమిన్‌కే హితవుగా చెప్పడం యొక్క అర్థం: 'మోమిన్'ల 'ఈమాన్'ను కోరడమైనది. దేనికంటే వారు కలిగియున్న **'ఈమాన్'**న్ను, ఇంకా వారి వద్ద లేని ఈమాన్‌ను సాధించాలని చేసే ప్రయత్నమును సరిదిద్దుకోవాలని. అలాగని వారి వద్ద ఈమాన్ లేదని కాదు.
4. దీన్'(ధర్మము) ఈమాన్ పై నిర్మింపబడియుంది. దాని యొక్క స్థానం హృదయం. నిలకడ యొక్క స్థానం అవయవాలు. ఇది **'ముర్జియ'కు** ధిక్కారం.
5. మరణం సంభవించే వరకు **'హక్క్'**(సత్యం), **'హిదాయత్'**(మార్గదర్శకం)పై నిలకడ తప్పని సరి.

## హదీసు ఉల్లేఖులు

### హజ్రత్ అబూ అమ్ర్ సుఫ్యాన్ బిన్ అబ్దుల్లాహ్ (రజి):

సుఫ్యాన్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అబూ రబిఅహ్ బిన్ హారిస్, అస్సఖఫీ, అత్తాయిఫీ, పేరు. 'కున్నియత్' గురించి రెండు అభిప్రాయాలు వున్నాయి. కొందరు 'అబూ అమ్ర్' మరి కొందరు 'అబూ అమ్రహ్', వీరు సహాబి, ప్రవక్త (ﷺ) తో ఉల్లేఖనం కూడ నిరూపితమై వుంది. 'ఉమర్ బిన్ ఖత్తాబ్ (رضي الله عنه) గారు వీరిని 'తాయిఫ్' యొక్క గవర్నరుగా నియమించారు. (రి.సా. ఉర్దు-1,పేజి:139)